జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం



సోమవారం | 13 | జులై | 2026 ◆ పేజీలు : 6


# ఉద్యోగ కల్పనే కాంగ్రెస్ లక్ష్యం

## ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూలై12(ప్రజా జ్యోతి)** ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి,పెనుబల్లి, వేంసూర్, కల్లూరు, తల్లాడ 28 మంది ప్రభుత్వ ఫ్రీ ప్రైమరీ స్కూల్ లకు గాను, 28 మంది ఇన్స్ట్రక్టర్ లకు, 28 మంది ఆయాలకు జాయినింగ్ నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు

మిగతా 2 లో...

# కందుకూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం లో పాల్గొన్న సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి



**వేంసూరు జులై 12 ప్రజాజ్యోతి** కందుకూరు గ్రామం లో బూరుగు ప్రవళిక, పృథ్వి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సోమి రెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కందుకూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నారావు, ఏ ఏం సి వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి,సొసైటీ అధ్యక్షులు గొర్ల సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్ది జగన్మోహన్ రావు,బూరుగు రవి,కందుకూరు గ్రామం ఇందిరమ్మ కమిటీ,కాంగ్రెస్ కమిటీ కందుకూరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు



# టీడబ్ల్యూ జేఎఫ్... ఐఎఫ్‌డబ్ల్యూ జే జాతీయ సంఘానికి అనుబంధమే!

## తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు – జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలి

## జులై 13 కలెక్టరేట్, 15 ఐ అండ్ పి ఆర్ ఆఫీస్ వద్ద నిరసనకు టిడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
జర్నలిస్టు మిత్రులారా, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ సంఘానికి అనుబంధం కాదంటూ కొందరు వ్యక్తులు కావాలనే దుష్ప్రచారం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం.దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ఐఎఫ్డబ్ల్యుజే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.దివంగత కే. విక్రమ్ రావు గారి నాయకత్వంలో బలోపేతమైన, 75 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక జర్నలిస్టుల జాతీయ సంఘం. ఐఎఫ్డబ్ల్యుజే అలాంటి జాతీయ సంఘానికి తెలంగాణలో అధికారికంగా అనుబంధంగా కొనసాగుతున్న ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మాత్రమే.2016లో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గం అధికారికంగా తీర్మానం చేసి ఐఎఫ్డబ్ల్యుజే అనుబంధాన్ని ఆమోదించింది. అప్పటి నుంచి నేటి వరకు మా సంఘం అదే అనుబంధంతో కొనసాగుతోంది. ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరు.టిడబ్ల్యూజేఎఫ్ లో కీలక బాధ్యతలు నిర్వహించిన సమయంలో సంఘాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పుకుంటూ వచ్చిన

మిగతా 2 లో...

# మెదక్ నుంచి తెచ్చి... చెరువుమాధారంలో కోస్తుండుగా....

- 7 అడవి పందులను పట్టుకున్న పోలీసులు
- వన్యప్రాణి చట్టం ప్రకారం కేసు నమోదు



**నేలకొండపల్లి, జూలై 12 ప్రజా జ్యోతి:** అక్రమంగా అడవి పందులను తీసుకొచ్చి... మాంసం విక్రయించేందుకు సిద్ధం కాగా...సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని అదుపులోకి తీసుకుని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు.వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ నుంచి నేలకొండపల్లి మండలం లోని చెరువు మాధారం కు అదివారం తెల్లవారు జామున డీసీఎం వ్యాన్ లో 7 అడవి పందులను తీసుకొచ్చారు. సూర్యాపేట జిల్లా లోని' చిలుకూరు కు చెందిన

మిగతా 2 లో...

# ఆకలితో ఉన్నవారికి అన్నదానం...

- మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా
- 'ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్'



**చింతకాని జులై 12ప్రజాజ్యోతి :** ఖమ్మం పట్టణంలోని సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న ద పీపుల్స్ ఆఫ్ గాడ్ చారిటబుల్ ట్రస్ట్, మంగళగూడెం ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నిరుపేదలు, నిరాశ్రయులకు ఉచిత ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది ఆకలితో ఉన్నవారికి ఒక్క పూట భోజనం అందించి మానవత్వాన్ని చాటారు.ప్రతి నెలా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచితంగా ఆహార పొట్లాలు పంపిణీ చేస్తూ

మిగతా 2 లో...

# తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ముస్తఫా

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి.ముస్తఫా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల ఎదుర్కొంటున్న పలు సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. ముస్లిం సామాజికవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయించాలని ఆయన



కోరారు. ముఖ్యంగా మైనార్టీ విద్యార్థులకు ఉచిత విద్య (ఫ్రీ ఎడ్యుకేషన్) అందించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ముస్లిం ల శుభ కార్యాల కోసం అత్యాధునిక షాదీఖానాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.ముస్లింల దహన సంస్కారాల కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు కొత్త కబరస్థాన్‌ల ఏర్పాటుకు స్థలాలు, నిధులు మంజూరు చేయించాలన్నారు.కేంద్ర నిధులతో ఈ సౌకర్యాలన్నీ కల్పించి మైనార్టీలను ఆదుకోవాలని ఆయన గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన గవర్నర్, కేంద్రం నుండి అవసరమైన సాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎండి. ముస్తఫా చొరవను పలువురు అభినందించారు.

## సింగరేణి పి.వి.ఎన్.ఆర్. కాలనీలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి జులై 12(ప్రజా జ్యోతి)**సత్తుపల్లి సింగరేణి పి.వి.ఎన్.ఆర్.కాలనీలోని క్వార్టర్స్‌లో నెలకొన్న మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలని ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు స్థానిక జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్‌ను ఆదివారం కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,క్వార్టర్స్‌లో ట్యాపుల లీకేజీలు, సింక్‌లు,వాష్ బేసిన్‌ల లీకేజీ వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని వెంటనే మరమ్మతులు చేపట్టి నివాసితులకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా,పి.వి.ఎన్.ఆర్.కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌కు విద్యుత్ వైరింగ్ పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నందున వాటిని తక్షణమే పూర్తి చేసి, కార్మికుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.కాలనీలో పార్క్, ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ పూల్ తదితర మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయాలపై జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి అతి త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పట్రాక్ బాబు, పిట్ సెక్రటరీలు సీతారామ రాజు,అశోక్, రత్న, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలి

- ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి దండి సురేష్





**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండలం వి వెంకటాయ పాలెం గ్రామపంచాయతీలో ఏఐవైఎఫ్ మండల మహాసభను ఆదివారం బానోతు రవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మండల మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి దండి సురేష్ మరియు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాన బాల రామకృష్ణ మండల మహాసభలో పాల్గొని ప్రసంగిస్తూ...ఉపాధి కల్పనలో పాలకుల నిర్లక్ష్యం వహించారన్నారు.ప్రపంచంలోని 193 దేశాల్లో ఎక్కడా లేని విధంగా భారతదేశంలో అత్యధికంగా 60 శాతం యువశక్తి ఉందని, అయితే ఈ అపారమైన మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు.ప్రధాని మోడీ పార్లమెంట్ సాక్షిగా ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, నేటికీ ఆ మాట నిలబెట్టుకోకుండా నిరుద్యోగులను వంచించారని మండిపడ్డారు.తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కానీ అసెంబ్లీ సాక్షిగా లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీలను గాలికొదిలేశాయని దుయ్యబట్టారు. కేవలం పోలీస్ శాఖలో తప్ప మిగిలిన ఏ శాఖలోనూ ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల్లో కేవలం ఉద్యోగ విరమణలు తప్ప, కొత్త నియామకాలు జరిగిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. యువత వ్యసనాల బారిన పడుతున్నారు.ప్రభుత్వాలు యువతను కేవలం తమ ఓటు బ్యాంకు రాజకీయాలకోసం వాడుకుంటున్నాయని ఆరోపించారు. సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్లే నేడు నిరుద్యోగ యువత తీవ్ర నిరాశకు లోనై గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు మరియు ఇతర చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల సమాజంలో దొంగతనాలు, మానభంగాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలు పెరుగుతున్నాయని హెచ్చరించారు.ఏఐవైఎఫ్ మండల నూతన కమిటీని 16 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కుంచా గోపీచంద్, అధ్యక్షులుగా గుండ్ల అశోక్, వర్కింగ్ కార్యదర్శిగా బానోత్ పవన్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాజేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం సిపిఐ కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయక కార్యదర్శి చింతల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రావన్, గిరిజన జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు బానోతు నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నాదెండ్ల పుల్లయ్య, జిల్లా నాయకులు కిరణ్ రావెళ్ల సురేష్, మండల నాయకులు, బానోతు రవి, గుగులోత్ హరి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ ను కలిగిన టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆదివారం రాంనగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన టీడబ్ల్యూజేఎఫ్ మీడియా డైరీని దత్తాత్రేయ కు అందజేశారు.మీడియా రంగం, జర్నలిజం వృత్తి పరిస్థితులు, యూనియన్ కార్యకలాపాలు తదితర విషయాలపై కొద్ది సేపు చర్చించడం జరిగింది. దత్తాత్రేయ ను కలిసిన వారిలో సంఘం నాయకులు బొల్లం శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.

## మంగాపురంతండాలో ముత్యాలమ్మ వేడుకలు

- బోనాలు, నృత్యాలు... ఆటా, పాటలతో సందడి
- బోనమెత్తిన సర్పంచ్ అశోక రాణి.



**నేలకొండపల్లి, జూలై 12 ప్రజా జ్యోతి:**మండలం లోని మంగాపురం తండా లో ఆదివారం ముత్యాలమ్మ పండగ ను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పెద్ద ఎత్తున ప్రభలు కట్టారు. మేళతాళాలతో ప్రదర్శన నిర్వహించారు. మహిళలు బో నాలు ఎత్తుకుని నృత్యాలు చేశారు. ఆటా, పాటలతో సందడి చేశారు. ముత్యాల మ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి..మొక్కులు చెల్లించుకున్నారు. బం ధువులు, కుటుంబ సభ్యుల రాక



తండాలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మంగాపురం తండా సర్పంచ్ ధీరావత్ అశోకరాణి, చెరువుమాధా రం మృత్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, ఉప సర్పంచ్ ధనావత్ నాగరాజు, రమణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి భరోసా యాత్రను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, జులై 12 ప్రజా జ్యోతి :**సింగరేణి భరోసా యాత్ర ను విజయవంతం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు... సింగరేణి కార్మికుల భవిష్యత్ కోసం వారి భద్రత కోసం భరోసా కల్పించేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. సోమవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు లు చేపట్టిన భరోసా యాత్ర కు అధిక సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ఉదయం 7 గంటలకు నాయకనగూడెం టోల్ గేట్ వద్ద వారి కి స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున రావా సూచించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ, భద్రత పారదర్శక పరిపాలన, బొగ్గు పరిశ్రమ అభివృద్ధి తెలంగాణ ప్రజలు ఆకాంక్ష అన్నారు. కార్మికులకు అండగా నిలుస్తూ...వారి సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. సింగరేణి బలోపేతం కోసం సాగే ఈ యాత్రలో ప్రతీ ఒక్కరూ కదలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నాయుకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, పుట్ల సత్యనారాయణ, కొండా హర్షవర్ధన్, పిట్టల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

- ప్రారంభం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అస్గర్

**ముదిగొండ జులై 12 (ప్రజా జ్యోతి )**ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో చెరుకూరి నాగేశ్వరరావు ఉమా దంపతుల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహాన్ని ప్రారంభం చేసిన జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ అజ్గర్ ఈ కార్యక్రమంలో



గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోతురాజు పురుషోత్తం యాదవ్, కోరట్ల పద్మ, మాజీ వార్డ్ మెంబర్ మారుతి వీరయ్య, మేస్త్రి పెరుమాళ్ళ పురుషోత్తం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కురవాలని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి**రఘునాథపాలెం మండలం పరిధిలోని జీకే బంజర గ్రామంలో వర్షాలు సమృద్ధిగా సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం మహిళలు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా పూలాభిషేకం, జలాభిషేకం నిర్వహించారు. గ్రామ దేవతలను (పోచమ్మ, ముత్యాలమ్మ, గంగమ్మ గ్రామ దేవతల కు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు మాట్లాడుతూ.విస్తారంగా వర్షాలు కురిసి చెరువులు జలకళ సంతరించుకోవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని నీళ్ల బిందెలు ఎత్తుకొని ఆలయాలకు చేరుకుని విగ్రహాలకు జలాభిషేకాలు చేశారు. ఇప్పటికే వర్షాలకే సాగుకు ఇబ్బందిగా మారిందన్నారు. వరుణుడు కరుణించకపోవడంతో పంటల సాగు నెల రోజులు వెనక్కి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో దైవ కృప కోసం అందరూ కలిసి పూజలు నిర్వహించామని, వానదేవుడు తమ ప్రార్థనలు ఆలకించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్థానిక సమస్యలపై వాలంటీర్ సర్వే



**నేలకొండపల్లి, జూలై 12 ప్రజా జ్యోతి:**స్థానిక సమస్యల పై పారా లీగల్ వాలంటీర్స్ సర్వే చేపట్టారు. మండలం లోని తిరుమలాపురం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పారా లీగల్ వాలంటీర్స్ ఇంటింటా సర్వే చేపట్టారు. పెన్షన్స్; రేషన్ కార్డులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులు అందుతున్నాయా లేదా అని క్షేత్ర స్థాయిలో బృందం వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామంలో మహిళ సంఘం భవనం. బస్టాండ్ ఇతరత్రా సమస్యల పై స్థానికులు టీమ్కు దరఖాస్తులు అందించారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలపై స్థానిక సర్పంచ్ కమదన ప్రవీణ్ ను కలిసి వివరించారు. కనీస మౌళిక వసతులు గురించి వివరాలు సేకరించారు. ఈసందర్భంగా టీమ్ ప్రతినిధి కొలిపాక నాగమణి మాట్లాడారు.... ప్రజలు న్యాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వారం రోజుల పాటు గ్రామంలో క్షేత స్థాయి పర్యటన చేయనున్నట్లు తెలిపారు. సర్పంచ్ ప్రవీణ్ సహాకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్స్ యం.నాగమణి, పి.సుశీల, నాగేంద్ర, పద్మావతి, కె.నాగేంద్ర, ఉదయ్, నాగలక్ష్మి, రుక్మిణీ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సి కోసం ఉద్యమిస్తాం

- **టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు**



**బోనకల్, జూలై 12(ప్రజా జ్యోతి):** తెలంగాణ రెండవ పిఆర్సి తక్షణ అమలు కోసం ఉద్యమిస్తామని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం బోనకల్ నందు జరిగిన సమావేశంలో ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైనా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తుందని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన విధంగా పిఆర్సీ ఇవ్వటంలో, డిఎలు మంజూరు చేయడంలో, నూతన పెన్షన్ విధానం రద్దు చేయడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57ను రాష్ట్రంలో అమలుచేసి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం కనపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ, ఆశ్రమ , గురుకుల పాఠశాలల్లో కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను శ్రమ దోపిడీకి గురిచేస్తూ అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, కోశాధికారి పి. నరసింహారావు, ఉపాధ్యక్షులు పి .గోపాలరావు, ఎఫ్ డబ్ల్యూ ఎస్ కన్వీనర్ జల్లా.కోటయ్య, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, మండల కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, కె. నిర్మల, బి సౌభాగ్య లక్ష్మి, ఉయ్యాల రామారావు, కే సురేష్, సీనియర్ నాయకులు కే లక్ష్మణరావు, ఎన్ నాగ మహేష్, బానోత్ రమేష్, ఉగ్గం. గంగాభవాని, రేఖం శీను, కిలారు. శ్రీనివాసరావు, ఎం నారాయణ, వీరన్న, జి శ్రీనివాసరావు, అల్వాల నాగేందర్, హరికృష్ణ, ఎం శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## యాద భాగ్యలక్ష్మి మృతికి సంతాపం

- **సంతాపం తెలిపిన బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు**



**బోనకల్, జూలై 12(ప్రజా జ్యోతి):** బోనకల్ మండలానికి చెందిన యాద భాగ్యలక్ష్మి (హనుమంత్ రావు – లక్ష్మి ల కుమార్తె )మృతి పట్ల బోనకల్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థి స్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ... యాద భాగ్యలక్ష్మి మరణం బాధాకరమని పేర్కొన్నారు. వారి కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ క్లిష్ట సమయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం యాద భాగ్యలక్ష్మి భౌతిక కాయం కు పూలమాల వేసి నివాళులర్పించి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఖనన ఖర్చుల నిమిత్తం ఆర్యవైశ్య సంఘం వారి కుటుంబానికి 5000/– ఆర్థిక సహాయాన్ని అందజేశారు.సంతాపం తెలిపిన వారిలో బోనకల్ మండల అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య సభ్యులు గుర్రం పూర్ణ చంద్రరావు, కటకం శ్రీనివాస్ రావు, తెల్లాకుల శ్రీనివాసరావు,బచ్చు వెంకటేశ్వరరావు, పల్లపోతుల గోపి, కలవల సుబ్బారావు, సుగ్గల బ్రహ్మం తదితరులు ఉన్నారు.

## సోషలిజం కల కాదు మానవత్వం, మనిషి తత్వం

- **పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండల రావు**




**బోనకల్, జూలై 12 (ప్రజా జ్యోతి):** సోషలిజం కల కాదు మానవత్వం, మనిషి తత్వం అని అందరికీ ఆరోగ్యం అందడం సోషలిజం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో ప్రజారోగ్యం – సోషలిజం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఆరోగ్యం అంటే శారీరక, మానసిక, సామాజిక సౌఖ్య స్థితి అని 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వచించిందన్నారు. సామాజిక ఆరోగ్యం అనేది ప్రయివేట్ వైద్యం ద్వారా సాధ్యం కాదని ఇప్పటి అనుభవాలు చెబుతున్నాయన్నారు. ఆసుపత్రుల సంఖ్య పెరగడం అంటే అనాగరికత పెరగడమే అని మహాత్మాగాంధీ చెప్పిన విషయం గుర్తుచేస్తూ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చి స్పెషలిస్టులు, ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి తప్ప రోగాలు, రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ సమయంలో సోషలిస్టు దేశాల్లో మాత్రమే ప్రజలకు సరైన వైద్య సేవలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. పెట్టుబడి లాభాన్ని మాత్రమే కోరుకుంటుంది తప్ప సామాజిక బాధ్యత, భద్రతను పట్టించుకోదన్నారు. ప్రకృతిని ప్రజలను కాపాడుకోవడం సామాజిక సమిష్టి బాధ్యతతో కూడిన ఆర్థిక ప్రణాళికా వ్యవస్థతో మాత్రమే సాధ్యమౌతుందన్నారు. సోషలిజం కల కాదని మానవత్వం, మనిషి తత్వం వికసింపజేసే అనివార్యంగా మనుషులందరూ కలిసి సాధించుకోవలసిన ఉన్నత సమాజమని తెలిపారు. ప్రజాస్వామ్య దేశాలలో కూడా ఆరోగ్య కార్యకర్తలు ద్వారానే నేటికీ పల్స్ పోలియో వంటి టీకా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. క్యూబా, చైనా వంటి సోషలిస్టు దేశాల్లో కేరళ వంటి కమ్యూనిస్ట్ పాలనలో కోవిడ్ సమయంలో అందించిన వైద్య సేవలను ప్రపంచం గుర్తించిందన్నారు. ఆరోగ్యం సరుకుగా కాక హక్కుగా అందాలంటే ప్రభుత్వ వైద్యం బలపడాలని సూచించారు. అది సోషలిస్టు సమాజం అయితే ప్రజారోగ్యం కోసం పటిష్ఠమైన ప్రణాళికాబద్ధమైన చర్యలు, పథకాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు వీరబాబు, బొప్పాల రమేష్, పి.వి.అప్పారావు, మురళీ, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన నటరాజ కుమారి

- **మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత**




**మధిర, ప్రజా జ్యోతి** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తూ,అంకితభావంతో సుదీర్ఘకాలం పాటు విద్యాబోధన చేసిన జవ్వాజి నటరాజ కుమారి సేవలు మరువలేనివని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం కొనియాడారు.ఆదివారం మధిర రిక్రియేషన్ క్లబ్లో జరిగిన నటరాజ కుమారి పదవీ విరమణ అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె,ఉపాధ్యాయురాలిగా నటరాజ కుమారి ప్రదర్శించిన నిబద్ధతను అభినందించారు.ఏ పాఠశాలలో పని చేసినా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఆమె పని తీరు ఎందరో ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని సుజాత పేర్కొన్నారు.నిరాడంబరమైన వ్యక్తిత్వంతో వృత్తి పట్ల గౌరవాన్ని చాటుకున్న నటరాజ కుమారి గారు,పదవీ విరమణ అనంతరం తన కుటుంబంతో కలిసి సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు.అనంతరం నటరాజ కుమారిని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం దంపతులు పూలమాలలతో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండపాల కోటేశ్వరరావు,టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,యడ్లపల్లి శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఫుల్ వీల్స్ లతో ప్రయాణించవద్దు

• సి ఐ.డి. మధు




**మధిర ప్రజా జ్యోతి** ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు పనులు జరుగుతున్న నేపథ్యంలో రైతు సోదరులకు మదిర రూరల్ సి ఐ మధు ముఖ్య విజ్ఞప్తి చేశారు.వరి పొలాల్లో దమ్ము పనులకు ఉపయోగించే ట్రాక్టర్లకు అమర్చే కేజీ వీల్స్ తో గ్రామీణ రహదారులు లేదా ప్రధాన రహదారులపై ప్రయాణించడం వల్ల రహదారులు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. దీనివల్ల ప్రభుత్వ ప్రజా ఆస్తికి నష్టం కలగడమే కాకుండా ఇతర వాహనదారులకు ప్రమాదాలు సంభవించే అవకాశమూ ఉందన్నారు.అందువల్ల రైతులు ఒక పొలం నుంచి మరో పొలానికి లేదా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లే సమయంలో కేజీ వీల్స్‌ను రహదారులపై నడపకుండా, వాటిని ఎత్తుకొని లేదా తగిన వాహనంలో తరలించాలని సూచించారు.నిబంధనలను ఉల్లంఘించి కేజీ వీల్స్‌తో రహదారులపై ప్రయాణించి రహదారులను దెబ్బతీసే వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సి ఐ మధు హెచ్చరించారు.రైతు సోదరులందరూ పోలీసు శాఖకు సహకరించి ప్రజా ఆస్తులను పరిరక్షించాలని, రహదారులను కాపాడాలని ఆయన కోరారు.

## ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో వ్యక్తికి తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, జూలై 12 ప్రజా జ్యోతి:** ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదం జరిగింది. ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఓ సెల్ఫోన్ టవర్ మరమ్మతుల కోసం కల్లూరు కు చెందిన కొంత మంది వచ్చి పనులు చేస్తున్నారు. ఆదివారం పనిలో భాగంగా ఈశ్వర్ అనే కార్మికుడు 11 కెవీ. లైన్ కు జంపర్లు కలిపేందుకు ఎల్సీ కోసం ఆన్లైన్ లో కోరారు. కానీ అనుమతులు రాకముందే జంపర్లు ను కలిపేందుకు ట్రాన్స్ ఫార్మర్ వద్ద పని చేస్తుండుగా...ప్రమాదవశాత్తు షాక్ కొట్టింది. అక్కడ నుంచి తొపుడు బండి పై పడటంతో తీవ్ర గాయాలైయ్యాయి. వెంటనే సహచరులు ఖమ్మం తరలించారు. ప్రస్తుతం ఖమ్మం లోని ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.

## తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు

**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం నగరం. ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు తెలంగాణ రాష్ట్ర గనులు, పరిశ్రమల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఎస్సీ వర్గీకరణ అమలు, రోస్టర్ పాయింట్ సిస్టమ్‌లో అవసరమైన సవరణలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రిగారికి మౌఖికంగా వివరించారు. ఎస్సీ వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, రోస్టర్ పాయింట్ విధానంలో ఉన్న సమస్యలను సరిదిద్ది అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకులు ప్రస్తావించిన అంశాలను శ్రద్ధగా విని వాటిని పరిశీలించి సంబంధిత స్థాయిలో చర్చించి తగిన చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు గుంతేటి వీరభద్రం, పల్లా రాజశేఖర్, ఉద్యోగ సంఘ నాయకులు జంగం లక్ష్మణ్ రావు, గుడిపూడి కృష్ణయ్య, పెరుమాళ్లపల్లి శ్రీనివాస్, కె. రామారావు, మాల మహా నాడు నాయకులు ముదుసు జాకబ్ ప్రతాప్, దాసరి శ్రీనివాస్, కొరివి దయానంద్, ఊళ్లోజి రమేష్ , పాగ యోనా, కామా ప్రభాకర్, కరాటే వేణు, కొప్పుల రామారావు, బిందె రమేష్, న్యాయవాదులు రెంటాల ఆనంద్, మర్రి ప్రకాష్, గోసోజు క్రిస్టఫర్, తోగరు భాస్కర్, ఉల్లోజి జగన్, చింతపల్లి వెంకన్న, జమ్మి వీరబాబు, రవి, గొట్టిముక్కల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రక్త పరీక్షల శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ బొగ్గులు గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో, ఆదివారం నవ శకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్త శిబిరాన్ని స్థానిక సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు ,ఈ కార్యక్రమంలో నవ శకం ఫౌండర్ మేకల రమేష్, రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి ఎరుపాలెం మండలం కెమిస్ట్రీ అండ్,డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రు వెంకటేశ్వరావు , వేముల వెంకటేశ్వరరావు , బూస్పల్లి వెంకటరెడ్డి , గ్రామ దీపిక, వెన్నపూస లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి ప్రేమతరు కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అంబటి



**చింతకాని జులై 12ప్రజాజ్యోతి :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రేమతరు మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా నాగులవంచ గ్రామంలోని శ్రీ సత్యసాయి ప్రేమామృత విద్యానికేతన్ ప్రాంగణంలో యువజన విభాగం ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటారు. ప్రేమతరు మొక్కల నాటే కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు తొలి మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీ సత్యసాయి సేవా సమితి, ఖమ్మం కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ దమ్మాలపాటి సుధాకరరావు, జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు, పెద్దలు తేలుకుంట్ల శ్రీనివాసరావు, గునుగుంట్ల లక్ష్మారెడ్డి లతో పాటు, కార్యవర్గ సభ్యులు, సమితి బాధ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువజన సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీతంపేట గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణి

**చింతకాని జులై 12ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీతంపేట గ్రామానికి చెందిన నారపోగు మల్లికార్జున్ రావుకు చెందిన సుమారు 44వేల రూపాయలు, షైక్ మీరాబీకి చెందిన సుమారు 27వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్ లను పంపిణి చేసిన గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి-పానకాలరావు ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, కాంగ్రెస్ నాయకులు బయ్యన శుభాస్,కాటమనేని పుల్లయ్య,నారపోగు యాకోబు,నారపోగు వెంకటేశ్వర్లు,పోలూరి శ్రీనివాసరావు,మణికల వెంకటేశ్వర్లు, ఆళ్ల అజయ్,జాల శ్రీనివాసరావు కంపాటి వెంకటేశ్వర్లు



## పొద్దుటూరులో ఘనంగా ఇందిరమ్మ ఇంటిని ప్రారంభం చేసిన కూరపాటి కిషోర్



**చింతకాని జులై 12ప్రజాజ్యోతి :** పొద్దుటూరు గ్రామానికి చెందిన ఎస్.కె. సైదులు – ఫిరంభి దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం, ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ ముఖ్య అతిథిగా హాజరైన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో.. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నం బ్రహ్మాచారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నున్న నాగయ్య, మూడో వార్డు సభ్యుడు కూరపాటి నరసింహారావు, ఐదో వార్డు సభ్యుడు మొగిలి కృష్ణయ్య, సీనియర్ నాయకులు తూములూరి ముత్తయ్య, ఎస్.కె. పుల్ల సాహెబ్ పాల్గొని గృహ యజమానులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమ సొంతింటి కలను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు.

## మధిర టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నటరాజ కుమారికి ఘన సన్మానం



**మధిర ప్రజా జ్యోతి** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మధిర హరిజనవాడలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన జవ్వాజి నటరాజ కుమారి కి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు★ తెలుపుతూఆదివారం జరిగిన ఆత్మీయ అభినందన సభలో టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, అనుమోలు కోటేశ్వరరావు లు మాట్లాడుతూనాలుగు దశాబ్దాలపైగా ఉపాధ్యాయ వృత్తిలో సంఘ సభ్యురాలుగా సంఘ లక్ష్యాలను ముందుకు తీసుకు వెళుతూ సమయపాలన, క్రమశిక్షణ, విషయనిపుణత ఆభరణాలుగా ఆదర్శ ఉపాధ్యాయినిగా ప్రధానోపాధ్యాయురాలుగా విలువైన సేవలు అందించారని కొనియాడారు.ఆత్మీయ అభినందన సభలో మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, ఈ వీరయ్య ల ఆధ్వర్యంలో పలువురు సంఘ నాయకులు, ఉపాధ్యాయులు ఘన సన్మానం చేశారు.

## సెల్ఫ్ యాక్సిడెంట్ లో బీటెక్ విద్యార్థి మధు మృతి



**సత్తుపల్లి జూలై12(ప్రజా జ్యోతి)** సెల్ఫ్ యాక్సిడెంట్లో ఓ బీటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం, మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన ధారావత్ శ్రీనివాస్, నాగమణిల కుమారుడు మధుసూదన్ రావు (25) గత మూడు రోజుల క్రితం మండల పరిధిలోని చంద్రపాలెం గ్రామంలో స్తంభాన్ని ఢీ కొట్టినాడు. తీవ్ర గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినాడు. మృతుడు ఇటీవలే బిటెక్ కంప్లీట్ చేసినాడు.చేతికి అందిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు, కిష్టాపురం గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ప్రారంభించిన సర్పంచ్ తాళ్లూరి స్వప్న



**చింతకాని జులై 12ప్రజాజ్యోతి** :జగన్నాధపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నూతనంగా నిర్మించుకున్న. షేక్ సైదా ఆశ దంపతుల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన గ్రామ సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మలు చేసిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని తెలిపారు.అలాగే గ్రామాల అభివృద్ధి తో పాటు ప్రజా లకు అవసరమైన మౌలిక వసతులు కల్పనకు నిరంతరం కృషిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమానికి మత్తేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున. ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి,గ్రామ శాఖ అధ్యక్షుడు వజ్రాల వెంకటేశ్వర్లు. గ్రామ పెద్దలు కిసాన్ సెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లయ్య,తాళ్లూరి రమేష్, తోటకూరి సైదేశ్వరావు.తోటకూరి నరసింహారావు,మండిపూడి కిషన్ రావు, అరువురి వెంకటేశ్వర్లు.సింగ్ కిషోర్.ముల్లంగి కోటయ్య. ఉపాధ్యక్షుడు యరమాల ప్రసాద్,గమ్మిడి ప్రసాద్,బీసీ సెల్ అధ్యక్షుడు ఎరుకుల వెంకటేష్,కొత్తపెల్లి హరీష్,అసేన్.సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## 14వ రోజుకు చేరిన కోల్ మైన్స్ అధికారుల రిలే నిరాహార దీక్షలు



**సత్తుపల్లి జూలై12(ప్రజా జ్యోతి)**కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సియంఓఎఐ) ఆధ్వర్యంలో అధికారుల న్యాయమైన డిమాండ్ల సాధనకై సత్తుపల్లి జనరల్ మేనేజర్ (జిఎం) కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం రోజుతో విజయవంతంగా 14వ రోజుకు చేరుకున్నాయి. యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ, అధికారులు చేస్తున్న ఈ పోరాటం రోజురోజుకూ మరింత ఉధృతమవుతోంది.ఆదివారం జరిగిన 14వ రోజు దీక్షా శిబిరంలో అడిషనల్ మేనేజర్ భాగ్యా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) టి. కృష్ణ, జూనియర్ ఇంజనీర్ (జెఇ) కె. రాజేందర్ పాల్గొని దీక్షలో కూర్చున్నారు. దీక్షా శిబిరానికి విచ్చేసిన తోటి అధికారులు, సిబ్బంది దీక్ష లో ఉన్న వారికి పూలమాలలు వేసి పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు వారాలుగా (14 రోజులుగా) అధికారులు శాంతియుత మార్గంలో నిరసన తెలుపుతున్నప్పటికీ, యాజమాన్యం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సీఎంఓఏఐ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనిచో ఈ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియాకు చెందిన సీఎంఓఏఐ ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు మరియు సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

# సర్ పేరుతో ఓట్ల తొలగింపును నిలిపివేయాలి




**నెలకొండపల్లి, జులై 12 ప్రజా జ్యోతి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సర్ పేరుతో తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి యేతర పేదల ఓట్ల తొలగింపును నిలిపివేయాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో ప్రస్తుత రాజకీయాలు ప్రజలపై ప్రభావం అనే అంశంపై జరిగిన స్టడీ సర్కిల్స్ ను ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం సర్ పేరుతో ఓట్లను తొలగించడం మానుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే బిఎల్ఓ లు ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు ఫారాలను అందించారని, వాటిని పూర్తి చేయడం అర్థం కాక ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో అధికారులే ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు ఫారాలను నింపి అర్హుల ఓట్లను తొలగించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో సర్ పేరుతో అర్హులైన పేదల ఓట్లు తొలగించారని తెలంగాణ రాష్ట్రంలో కూడా తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేలా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలనీ కోరారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా విబిజి రామ్జి చట్టాన్ని తీసుకొచ్చి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. వ్యవసాయ కార్మికులు, రైతులు, ప్రజలు పోరాడి సాధించుకున్న అనేక హక్కులను బిజెపి ప్రభుత్వం తొలగిస్తూ ప్రజల జీవితాలను కార్పొరేట్ శక్తులకు ఫణంగా పెడుతుందని మండిపడ్డారు. ఇప్పటికే 29 కార్మిక చట్టాలను తొలగించి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోల్డ్ తీసుకొచ్చారని, విద్యుత్ సంస్కరణ పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రైవేటు శక్తులకు అప్పగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్యవంతం చేసి ఆగస్టు 15 న జరిగే జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి.రెడ్డి, స్టడీ సర్కిల్ కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ళ సుదర్శన్ రావు, పార్టీ సభ్యులు కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, సామల మల్లికార్జున్, పార్టీ మండల నాయకులు ఎడ్ల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**చింతకాని జులై 12 ప్రజాజ్యోతి :** ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు అనంతరం మదుపల్లి భాస్కర్ ను ఆలింగనం చేసుకొని కన్నీటి పర్యంతమైన ఉసికెల సైదులు తను సంతోషం ఆప పట్టుకోలేక ఆనంద భాష్పాలను రాల్చి జరిగినది తరువాత సైదులు మాట్లాడుతూ గత పది సంవత్సరముల నుంచి నా సొంత ఇంటి కల కోసం ఎదురుచూస్తున్నానని అయితే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో మదుపల్లి భాస్కర్ నాయకత్వంలో చింతకాని గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ అబ్దుల్ మజీద్ అన్నయ్య నాకు ఎంతో సహకారం అందించడం వలన నా సొంతింటి కల నెరవేరినదని నా జీవితంలో ఈరోజు మర్చిపోలేనిదని తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో అండగా ఉంటుందని భవిష్యత్తులో వారి కోసం ఇంకా మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ చింతకానిమండల యూత్ సెక్రటరీగా నేను కోరుకుంటున్నాను అని చెప్పడం జరిగింది.

## ఈ నెల 15న హైదరాబాద్‌లో జరిగే నిరుద్యోగ ధర్నాను జయప్రదం చేయాలి

- రాష్ట్రంలోని ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి:
- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు





**నేలకొండపల్లి, జూలై 12 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న హైదరాబాద్‌లో నిర్వహించనున్న నిరుద్యోగ ధర్నాను జయప్రదం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు పిలుపునిచ్చారు.డీవైఎఫ్ఐ నేలకొండపల్లి మండల మహాసభ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి సమగ్ర చర్యలు చేపట్టాలని కోరారు. యువత హక్కుల సాధన కోసం నిర్వహించే ఈ నిరుద్యోగ ధర్నాలో యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) యువత సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సంఘమని, యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగ సమస్యపై పోరాటం చేయడం, యువత హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు నిర్వహించడం సంఘం ప్రధాన లక్ష్యాలని తెలిపారు.యువతను సంఘటితం చేస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ అవగాహన పెంపొందించడం, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాల కోసం కృషి చేయడం, సమాజంలోని అసమానతలు, వివక్ష, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పించడం డీవైఎఫ్ఐ ముఖ్యమైన కార్యక్రమాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ యువత భవిష్యత్తు కోసం డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మండల కమిటీని ఎన్నుకుని, యువత సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల బాధ్యులు కె వి రెడ్డి గారు, డివిజన్ అధ్యక్షురాలు వనజ రాథోడ్, డీవైఎఫ్ఐ మాజీ సీనియర్ నాయకుడు ఎలమద్ది లెనిన్, మండల అధ్యక్ష కార్యదర్శులు కనతాల వెంకటేశ్వర్లు, రాసాల నవీన్, డివిజన్ కమిటీ సభ్యుడు తుడుం నాగరాజు, మండల కమిటీ సభ్యులు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని పెగళ్ళపాడు గ్రామంలోని కోట సామ్రాజ్యం చిరకాల కోరిక ఇందిరమ్మ నివాస గృహం నెరవేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. గ్రామ సర్పంచ్ కాకర్లమూడి అనిల్ ఆధ్వర్యంలో,ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు గారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కంచర్ల వెంకటనర్సయ్య ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ సగ్గుర్తి వెంకట్ నారాయణ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ పాషా గ్రామ శాఖ అధ్యక్షుడు యరమల కోటి రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని లబ్ధిదారులు మాట్లాడుతూ..... ఎన్నో సంవత్సరాలు ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ నిరుపేదలకు ఇంటి కలను నెరవేర్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. నిరుపేదలకు అండగా ఉంటూ ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ పేదలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.అనంతరం నాయకులు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు .